18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 9 నవంబర్ 2024 పేజీలు : 12

# రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్



మేడిపల్లి, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా, యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి దేవాలయం వద్ద రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఉపా ధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా ఆయనకు ప్రత్యేక శుభాకాం క్షలు తెలియజేసి,తమ ప్రాంతాల్లో కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి హిందువులంతా బిచ్చగాళ్లనుకుంటున్నారా...

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన నుంచి 100 దేవాలయాలపై దాడులు జరిగాయి
- ఆలయాల దాడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదు
- ఆలయాల ధ్వంసం దోషులను కఠినంగా శిక్షించాలి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇలాంటి దాడులు పెరిగిపోతున్నాయి






శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 08) : శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న జరిగిన నవగ్రహాల గ్రహాల ధ్వంసం పై ఘటనా స్థలాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందూ దేవాలయాలపై, హిందూ యువకుల పై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం శంషాబాద్ మున్సిపాలిటీ ఎయిర్ పోర్ట్ కాలనీ లో హనుమాన్ దేవాలయం ముందు ఉన్న నవగ్రహ విగ్రహాలపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసిన ఘటన ఘోరమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్అ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందూ దేవాలయాల లక్ష్యంగా దాడులు విపరీతంగా పెరిగాయి. మిగతా 2లో

# వైభవంగా ముగిసిన చట్ పూజ వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 8) : మేడ్చల్ మండలంలో చట్ పూజ వేడుకలు వైభవంగా ముగిశాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామ పరిధిలో గల చెరువు వద్ద జన్ సేవా సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై శివాలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం అనంతరం ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మహిళా భక్తులు ఉపవాస దీక్ష కొనసాగించి వారి భర్త ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సిరిసంపదలతో బాగుండాలని ఆకాంక్షిస్తూ వారు నివాసముండే సమీ పంలోని చెరువులోకి సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయం నుంచి మరుసటి రోజు ఉదయం సూర్యుడు ఉదయించే వరకు చెరువులోనే నిలబడి పూజలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మిగతా 3లో

# వైద్యులు సమయపాలన పాటించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం ధారూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఓ పి రూమ్,ల్యాబ్ ను పరిశీలించారు. మీా సందర్భంగా మాట్లాడుతూ ఎంత మంది వైద్యులు ఉన్నారు.ప్రతి రోజు ఆసుపత్రి కి ఎంత మంది పేసెంట్లు వస్తారు అని వైద్య సిబ్బందిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఎన్ని ప్రసవాల కేసులు నమోదు చేసారని, సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు.ఓ పి, ల్యాబ్ ను పరిశీలించారు.అదేవిధంగా ఆసుపత్రి లో రన్నింగ్ వాటర్ ఉందా, లైట్స్, ఫ్యాన్స్, సరిపోను ఫర్నిచర్ ఉన్నా యని వివరాలు అడిగి తెలుసు కున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు.ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వీరితోపాటు ఎంపీడీవో నరసింహులు ఎంపీ ఓ షబ్బీవుల్లా ఖాన్,వైద్య సిబ్బంది సురేందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08): తెలంగాణ ప్రజల గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం సీఎం జన్మదినాన్ని పురస్కరించుకొని ముందగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిగతా 2లో

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- ఆసుపత్రిలో ప్రసూతి సంఖ్య పెంచాలి
- రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించడండి
- ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08): నేటి సమాజంలో మొదటి ప్రాదాన్యత వైద్యానికి ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు, వాహనాల పార్కింగ్ తీరును చూసి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా 2లో

# ప్రజల గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి





**మొదటిపేజీ తరువాయి...** కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫరూఖ్‌నగర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల నవోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి, ఆశ్రమ నిర్వహణ కోసం నిర్వాహకులకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సేవా సంస్థలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సీఎం జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా నాయకుడని, పేదల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడన్నారు. నియంతృత్వ పాలనకు ఎదురు నిలిచి పోరాడి గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నారని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కె. చెన్నయ్య, నాయకులు యాదయ్య యాదవ్, మహ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, అగ్గనూరు విశ్వం, అగ్గనూరు బస్వం, కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, యాదగిరి యాదవ్, కొమ్ము కృష్ణ, చంద్రశేఖర్, దంగు శ్రీనివాస్ యాదవ్, తుపాకుల శేఖర్, అందె మోహన్, రాజేందర్ రెడ్డి, మాధవులు, నెహ్రూ నాయక్, ముబారక్ ఖాన్, మురళీ మోహన్, హరినాథ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాం, అర్జున్ లక్ష్మణ్, జాంగారి రవి, శ్రీధర్ రెడ్డి, సంగెం ఇబ్రహీం, కొప్పునూరి ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు





**మొదటిపేజీ తరువాయి...** స్థానిక మున్సిపల్ కమీషనర్ చీమ వెంకన్నకు పార్కింగ్ , పరిసరాల పట్ల వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి వార్డును తిరిగి చూసిన కలెక్టర్ వైద్యులకు తగు సూచనలు చేశారు. రోగులను పడుకోబెట్టె స్టెక్చర్‌లపై ఉన్న బెడ్ షీట్‌లు పరిశుభ్రంగా లే కపోవడంతో వాటిని మార్చివేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు ఉండాలని నిధుల కోసం ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఆసుపత్రిలో ప్రతి నెల ప్రసూతుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్టులు ఉండి నెలకు 100 ప్రసూతులు జరగడం ఏమిటని, ప్రతి నెలా 300కు పైగా డెలివరీలు జరిగే విదంగా వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పని సమయాల్లో వైద్య సిబ్బంది తమ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు. వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రైవేటు దవాఖానాకు రిఫర్‌లు చేసినట్లు రుజువైతే ఉద్యోగాలు వదులు కోవాల్సిందేనని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, ప్రతి వారం రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆసపత్రిని సందర్శించాలని సూచించారు. వచ్చే నెలలో మరోమారు తను ఈ ఆసుపత్రిని సందర్శిస్తానని, అప్పటి వరకు ఆసుపత్రి సేవల్లో, పరిసరాల్లో పూర్తిగా మార్పురావాలని సూచనలు చేశారు. ఆకస్మిక తనిఖీల్లో కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ చీమ వెంకన్న, ఆర్డీవో సరిత, తహశీల్దార్ పార్థసారథి ఉన్నారు.

# నాగిల్ల జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల ఇబ్బందులు తీర్చిన బి.కె.ఆర్

- నిర్వాహణ కొరవడి పిచ్చిమొక్కలతో నిండిపోయిన జడ్‌పిహెచ్‌ఎస్ క్రీడా మైదానం
- విద్యార్తుల ఇబ్బందులను ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌కు వివరించిన ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ, హెచ్‌ఎం
- వెంటనే స్పందించి సొంత నిధులతో క్రీడామైదానాన్ని చదునుచేయించిన భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 08): మాడ్గుల మండలం నాగిల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం గతకొంత కాలంగా నిర్వామణ కొరవడి పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో విద్యార్తుల క్రీడలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఇటీవలే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవచూపాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన బికెఆర్ తన సొంత నిధులతో శుక్రవారం పాఠశాల ఆవరణ మొత్తం డోజర్ సహాయంతో చదునుచేయించి పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగింపజేశారు. పాఠశాల క్రీడామైదానమంతా శుభ్రం కావడంతో విద్యార్థినీ, విద్యార్తులు, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## ముఖ్యమంత్రి హిందువులంతా బిచ్చగాళ్లనుకుంటున్నారా...




**మొదటిపేజీ తరువాయి...** ఎక్కడ దాడులు జరిగినా పిచ్చోడు చేశాడని చెప్పి చేతులు దులుపుకోవడం పొరపాటు గా మారింది అన్నారు. పిచ్చోళ్లకు హిందూ దేవాలయాలు దొరుకుతాయా మసీదులు చర్చిలు కనిపించవా అన్నారు. సిద్ధాంతి కట్ట మైసమ్మ దేవాలయ త్రిశూలం ధ్వంసం... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుంచి ఇప్పటివరకు 100 హిందూ దేవాలయాలపై దాడులు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే దాడులు పెరిగాయి అన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు చేస్తే కొత్త దేవాలయం నిర్మిస్తానని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందువులు అంత బిచ్చగాళ్ళలా కనిపిస్తున్నారా మీరు ఇచ్చే డబ్బులకు హిందువులు ఎవరు ఆశపడే వారు కారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషమని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను ఖండిస్తూ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపితే బాగుండేది అన్నారు. దాడులు జరిగినప్పుడు పోలీసులు హడావుడి చేయడమే తప్ప నిజమైన నిందితుడిని పట్టుకున్న దాఖలాలు ఎక్కడా లేవన్నారు. దాడి చేసిన వారిని హిందువులే పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరుగుతుందని ఇప్పటికైనా పోలీసులు దేవాలయాలపై దాడి చేసిన అసలు నిందితులని పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. కొత్త తరహా మోసం.. అందమైన అమ్మాయి కవ్విస్తుంది. పబ్స్‌కి వెళ్తే జాగ్రత్త హిందూ దేవాలయాలపై దాడి జరిగినప్పుడు స్పందించిన వాడే నిజమైన హిందువులు అన్నారు. బీజేపీ పార్టీ హిందువుల పక్షాన ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్క వేణుగోపాల్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, కుమార్ యాదవ్, దేవేందర్, వై శ్రీధర్, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, కొమురయ్య, సంగప్ప, శ్రీ వర్ధన్ రెడ్డి, డిఎల్ స్వామి, రాహుల్, మహేష్, కుమార్ యాదవ్, సునిగంటి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో రాష్ట ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 08 ) :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేడు షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్,మహిళా అధ్యక్షురాలు అశ్విని, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్ నాయక్, నర్సింలు, నాయకులు రామ్ రెడ్డి,మొహమ్మద్ ఖుద్దూస్ , దండు రాహుల్, గౌరీశ్వర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ జానీ, వెంకట్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, కావలి శ్రీరాములు,బేగరి శేఖర్, రాఘవేంద్ర స్వామి, సాయి, ప్రశాంత్, శ్రీనివాస చారి, కృష్ణారెడ్డి, అశోక్, జంగయ్య, కిషోర్ నాయక్, మహమ్మద్ రఫీక్, శేఖర్, కృష్ణ, దయాకర్, ధర్మారెడ్డి, పాండు, కిరణ్, వీరారెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, అంజయ్య ,నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నడుమ సిఎం జన్మదిన వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 08): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషా పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఉర్దూ మీడియం స్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటరెడ్డి మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ బాబా,మాజీ వార్డ్ సభ్యులు డొంకని శంకర గౌడ్, ముద్దం మల్లేష్ యాదవ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు ముద్దం మహేష్ యాదవ్, మోనారిటి వర్కింగ్ అధ్యక్షులు సయ్యద్ సర్దార్,సందీప్ రెడ్డి, కమిటి సభ్యులు అనరసి అంజయ్య, డొంకని వెంకటేశ్ గౌడ్, సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 8 (మేజర్‌న్యూస్): ప్రభుత్వ మద్దతు ధర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ తెలిపారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని కొత్తూర్, వడిచర్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, నాయకులు నర్సిములునాయుడు, మల్లికార్జున్, దేశ్యానాయక్, భీమ్‌రెడ్డి, భీమ్‌రావు, రాంచంద్రయ్య, ప్రవీణ్, ఎల్లప్ప, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ మహేశ్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగంగా ఇండ్లను గుర్తించి అట్టి ఇండ్లకు స్టిక్కరింగ్ చేయుటకు ఎనుమారటర్ లుగా 94 టీచర్లలతో 36 గ్రామ పంచాయతీలలో 11659 ఇండ్లకు స్టిక్కరింగ్ చేసి ఇండ్ల వివరాలను సేకరించడం జరిగినది. అట్టి సర్వే గూడూర్,దొంగఎంకపల్లి, దోర్నాలపల్లి, గొడుగోనిపల్లి, గోన్యానాయక్ తాండ, కేసులమ్మ తాండ, మైలారం గ్రామల లో సర్వే కార్యక్రమామును పరిశీలించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు, ఎంపీవో సోమలింగం,వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలను, తనిఖీ చేసి పలు రికార్డులను విద్యార్థులకు న్యాయమైన విద్య తో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని తెలియజేశారు. తదనంతరం అంగన్వాడి సెంటర్లను పరిశీలించారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

- వధు వరులను ఆశీర్వాదించిన పట్నం
- పట్నం వెంట ఉన్న పాత క్యాడర్



వేడుకల్లో పాల్గొన్నాచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 08): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంతో పాటు ఈ సెగ్మెంట్ లోని వివిధ చోట్ల శుక్రవారం నాడు జరిగిన పలు శుభ కార్య క్రమలల్లో ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఆయన పాల్గొని బిజీ బిజీగా గడిపారు పట్నం మహేందర్ రెడ్డి రాకతో ఆయనకు ఉన్న పాత క్యాడర్ నేతలు అంత ముందు కు వచ్చి స్వాగతం పలికారు ముందుగా టౌన్ లోని సాయి పూర్‌లో గల తులసి గార్డన్‌లో జరిగిన బషీరాబాద్ సొసైటీ చెర్మన్ వెంకట్రాంరెడ్డి కుమారుని పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వినాయక కాన్వెన్సన్ హల్ లో జరిగిన వ్యాపార వేత్త రామ్ గోపాల్ కుమారిని పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. మాల్ రెడ్డి పల్లీ లో గల హనుమాన్ పంక్షన్ హల్ లో జరిగిన మరో పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమలల్లో నేతలు బషీరాబాద్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ మాధవ రెడ్డి, అజయ్ ప్రసాద్, శంకర్ రెడ్డి, బాలవంత్ రెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన చట్ పూజ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్





మొదటిపేజీ తరువాయి... అనంతరం జన్ సేవా సంగ్ నిర్వాకులు చట్ పూజలో పాల్గొనే వారు మూడు రోజులపాటు ఉపవాసం ఉంటారని అందుకు వారికి మరుసటి రోజు సెలవు రోజు ప్రకటించే విధంగా సహకరించాలని ఎంపీని కోరగా ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంగ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాండే, కపిరాజు సింగ్, సుజిత్ సింగ్, సంతోష్ పాండే, అశోక్ ప్రసాద్, దినేష్ రజాక్, అజయ్, శోభారాణి, బోలా సింగ్, నాగమణిలు పాల్గొన్నారు.



## పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మిక తనిఖీ



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): పెద్దేముల్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశాడు.ఆరోగ్య కేంద్రం లోని ఓపీ, ల్యాబ్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలపై డాక్టర్ ప్రమోద్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బంది ప్రశ్నించారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎన్ని ప్రసవాల కేసు నమోదు చేశారని సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు.



# సీహెచ్ సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 08): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. కేంద్రంలో ఓపీ,ల్యాబ్,ఫ్యాన్లు, లైట్లు,సౌకర్యాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు ఎక్కువగా ఎందుకు జరగడం లేదని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర భవనంలో రూప్ లీకేజీతో పాటు నిరుపయోగంగా ఉన్న మరుగుగొడ్లను మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపాణి ఎంపీడీఓ పుష్పలీల,ఎంపీవో యాదయ్య, ఎమ్మార్వో అంజయ్య అధికారులుసిబ్బంది తదితరులు ఉన్నారు.



# రేవంత్‌రెడ్డి కృషితోనే తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం

- టిపిసిసి అధ్యక్షులుగా తెలంగాణవ్యాప్తంగా రైతుభరోసాయాత్ర చేపట్టి గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చిన రేవంత్‌రెడ్డి
- అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు, ఆరు గ్యారేంటీలను పకడ్బందీగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ఏకకాలంలో రూ.2లక్షల రైతురుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కింది
- మాడ్గులలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 08): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తుడిచిపెట్టుకుపోయిందని భావించే స్థితికి చేరిన కాంగ్రెస్ కు టిపిసిసి అధ్యక్షులుగా రాష్ట్ర వ్యాప్తంగా వేల కిలోమీటర్ల పాదయాత్రతో ప్రజా చైతన్యానికి శ్రీకారం చుట్టి కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసిన ధీశాలి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అని మాడ్గుల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. గత పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి ఉందని వారు ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉంచి కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం రాములుగౌడ్, లక్ష్మినారి, అన్నెపాక యాదయ్య, అన్నెపాక నర్సింహ్మ, కామోజీ అంతయ్య, ఎమ్మె బీరయ్య, ఎమ్మె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నెపాక శ్రీకాంత్, అన్నెపాక శ్రీకాంత్, బాబు, కాసాని మల్లేష్‌గౌడ్, రేవంత్‌మిత్రమండలి నాయకులు హుస్సేన్, గోవింద్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- చౌహన్ హాస్పిటల్ లో మెమోగ్రామ్ సేవలను అందుబాటులో..
- పేద ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం.. సబితా రెడ్డి
- హాస్పిటల్ యజమాన్యులు డాక్టర్లు ఉదయ్ కుమార్,వినయ్ కుమార్

బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 08): సాయి నగర్ కాలనీలోనీ చౌహన్ హాస్పిటల్ లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై ఆమె ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ సమీపంలో సాయి నగర్ చౌహాన్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ వినయ్ కుమార్ లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మెమోగ్రామ్ సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు హాస్పటల్ యాజమాన్యానికి కృతజ్ఞతతో శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని యజమాని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, బి ఆర్ ఎస్



ప్రజాప్రతినిధులు నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, టి. శ్రీనివాస్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ చిగిరింత శ్రీరామ్ రెడ్డి, మహిళా నాయకు రాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లిలో ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు

★స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగాలు ★పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 08):తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జల్ పల్లిలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డితో కలిసి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో ఫోర్త్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందన్నారు. పేదరికం పోవాలంటే మంచి విద్య – ఉద్యోగం ఉండాలని సూచించారు కేఎల్ఆర్.జల్ పల్లి మున్సిపాలిటీ హైదరాబాద్ లో విలీనమైతే రోడ్లు, డ్రైయినేజీ వ్యవస్థ అంతా



బాగుపడుతుందన్నారు.ఇక్కడి పేదలు, టాక్సులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని,అందువల్ల భవిష్యత్ లో పిల్లలను స్కిల్ యూనివర్సిటీలో జాయిన్ చేసి,మంచి ఉద్యోగాలు పొందేలా చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. ఆవో – సీకో –గరీబీ హఠావో అన్నారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా పేదలకు సహాయం చేస్తున్న యూసుఫ్ ఖాద్రీని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఈకార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్దన్ రెడ్డి, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ బుడమల యాదగిరి, నవీన్ గౌడ్, షేక్ ఫజల్, మహమ్మద్ వసీం, మతీన్, ఇస్మాయిల్, సల్మాన్, ఇక్బాల్ బీన్ ఖలీఫా, మహమ్మద్ అక్రమ్, మస్నా రవి, దిలీప్ గౌడ్ తో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు బొక్క భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# చెన్నంపల్లిలో సర్వే స్టిక్కరింగ్, అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపిడిఓ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 08):ఆమనగల్లు మండలం చెన్నంపల్లి (మాలెపల్లి) గ్రామపంచాయతిని శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సర్వే నోడల్ అధికారిణి కుసుమమాధూరి సందర్శించారు. ఈసందర్భంగా గ్రామ కార్యదర్శి ఇందిర ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే స్టిక్కరింగ్‌ను పరిశీలించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామపంచాయతి పరిధిలోని కంపోస్ట్‌యార్డ్, నర్సరీలను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతి కార్యదర్శి ఇందిర, ఏపిఓ మాధవరెడ్డి, ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్ జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 08): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ అల్కాపూర్ చౌరస్తా జంక్షన్‌లో బాణాసంచా కాల్చి కేక్ కట్‌చేసి నాయకులతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్‌ప్రసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, రామక్రిష్ణారెడ్డి, పురుషోత్తం, తాజ్‌బాయ్, సినియర్ నాయకులు నరేష్, ముత్యాలు, శ్రీరాముల, ఏరోళ్ల రాజు, కె.రవికాంత్, పిట్టల సత్యనారాయణ, మహేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, మైనార్టీ అధ్యక్షురాలు షేక్ హాజీ, మహిళా అధ్యక్షురాలు కె. శ్రవన్, కె.పవన్, పృధ్విరాజ్, కె. కార్తీక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్, బషీర్, ప్రభావత్ శ్రీనివాస్, పద్మ శ్రవణ్, మహేందర్‌రెడ్డి, ప్రదీప్, బల్వంత్‌రెడ్డి, మోస్సిన్ సావిత్రి, రమాదేవి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమగ్ర ఇంటింటి సర్వేను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తాం : కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ కుక్కల మాన్యం, శాంతినగర్ కాలనీ, 6 వ డివిజన్ మధుపార్కు అపార్టుమెంట్‌లలో డోర్ స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన మేర ప్రజలకు అవగాహన సైతం కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజల నుంచి సానుకూల స్పందనను ఆశిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, మేనేజర్ ఈ.మంజులత, ఆర్ఐ కె శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయండి

## హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08): కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు పరస్పరం సహకరించుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో 16వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి న్యాయస్థానాన్ని ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన కోర్టుల ఏర్పాటు ద్వారా న్యాయవాదులకు, కక్షిదారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పరస్పర సహకారంతో కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అదనపు న్యాయమూర్తి రత్న పద్మావతి, ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఆంజనేయులు, స్థానిక న్యాయమూర్తులు రాజ్యలక్ష్మి, ధీరజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

● డిఎం ఎచ్ఓ డా. వెంకట రవణ




సమావేశంలో మాట్లాడుతున్న
డిఎం అండ్ ఎచ్ఓ వెంకట రవణ

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 08)ః అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పి.హెచ్.సి వైద్యాధికారుల పనితీరు ఆధారంగానే జిల్లా వైద్యశాఖ ప్రగతి ఆధారపడి ఉంటుందని కాబట్టి వైద్యాధికారులందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని డిఎం ఎచ్ఓ వెంకట రవణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు మరియు జిల్లా పరిధిలోని అన్ని డిఎం అండ్ ఎచ్ఓ వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాలు, మాత శిశు సంరక్షణ సేవలు, కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా నివారణ నియంత్రణ చర్యలు, కుష్టు మలేరియా, హెచ్ఐవి వంటి అంటువ్యాధుల నివారణ, నియంత్రణ నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ కొరకు నిరంతరం స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగించాలని కోరారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ,సిగరెట్టు, గుట్కా కైనీ, జరద వంటి వాటిని వినియోగించకుండా వాటి వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించా లని సూచించారు. ముఖ్యంగా గర్భవతులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు, సేవలు అందే విధంగా జాగ్రత్త పడాలని ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని సాదరణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ లను చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలైన త్రాగునీటి వసతి, పేషంట్ వేచియుండు గదిలో కుర్చీలు ఉండే విధంగా చూడాలని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్లాబ్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు, కనీస వసతులకు ఏర్పాటు కొరకు త్వరలో నిధులు విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని కార్యాలయ పని వేళలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నేహా, డాక్టర్ నిరోషా మరియు డిప్యూటీ డెమో శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, ఆఫీస్ సూపరిండెంట్ నర్సిములు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆఓఉః ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి

● ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
● సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహణ
● రక్తదాన శిబిరంలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః రక్తదానం చేయండి ప్రాణదాతలుకండని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని బోడుప్పల్,పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంతో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని, సి ఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు వందల మంది దాతలు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా,సామాజిక కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజవంతం చేసిన ప్రతి ఒక్కరికి తుంగతుర్తి రవి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




రక్తదానం చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

# తాండూరులో జరిగిన వివిధ శుభ కార్య క్రమల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

● వదూ వరులను ఆశీర్వాదించిన బుయ్యని

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః

తాండూరు పట్టణంలో శుక్రవారం నాడు వివిధ చోట్ల జరిగిన పలు శుభ కార్యక్రమలల్లో ఆర్ బి ఓ ఎల్ ఫ్యాక్టరీ అధినేత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పలువురి తో కలిసి పాల్గొన్నారు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, మిత్రులతో కలిసి పాల్గొన్నారు టౌన్ లోని వినాయక కన్వెన్సన్ హల్ లో జరిగిన వ్యాపార వేత్త రామ్ గోపాల్ కుమారుని వివాహం, తులసి గార్డెన్ లో జరిగిన బషీరాబాద్ సొసైటీ చెర్మన్ వెంకట్రాంరెడ్డికుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు మరికొన్ని చోట్ల జరిగిన శుభ కార్యక్రమలల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వదు వరులను శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదించారు ఈ కార్యక్రమలల్లో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు అజయ్ ప్రసాద్, శంకర్ రెడ్డి, డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, సొసైటీ చెర్మన్స్ రవి గౌడ్, సురేందర్ రెడ్డి, తో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 8): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కొడంగల్ పట్టణంలోని ఇంధన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఆవరణలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతీ పేదవాడికి ఆరు గ్యారంటీలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ సర్పంచ్ బి.పకీరప్ప, నాయకులు ఎస్ఎం.గౌసన్, రమేశ్, శ్రీకాంత్, జయతీర్థచారి, వాహేద్‌రాజ, సయ్యద్‌మునీర్, అహ్మద్‌ఖాన్, ఆంజనేయులు, ముఖీద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

● మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



కోటపల్లిలో సీఎం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులు

కోటపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః కోటపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పలువురు పేదలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కొట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య, యువ నాయకులు దినేష్కుమార్ , మన్నాన్ అన్సారి, రాము నాయక్, మాజీ ఎంపీటీసీలు నరసింహారెడ్డి, సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, నవంబరు 8 (మేజర్‌న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి బొంరాస్‌పేట్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు పేల్చుతూ జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, దేశ్యనాయక్, నర్సిములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
9 నవంబర్ 2024

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా తోడుంటుంది

▶▶ కాంగ్రెస్ కొత్తూర్ మున్సిపాలిటి అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ ▶▶ రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన సందర్భంగా మాందోని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు ▶▶ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు పండ్లు,బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





కొత్తూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 08): అధికారం చేపట్టిన 10 నెలల్లోనే అన్నివర్గాల మన్ననలు పొందుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేలలా తోడుంటుందని కాంగ్రెస్ కొత్తూర్ మున్సిపాలిటి అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ అనానరు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా ముఖ్యమంత్రికి బ్రహ్మరథం పడుతున్నట్లు ఆయన కొనియాడారు.కొత్తూర్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ కొత్తూరు మున్సిపాలిటి అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా పాలన సాగించాలని ఆకాంక్షిస్తూ స్థానిక నారాయణగూడకాలనీలోని మందోని బాయి మైసమ్మ దేవతకు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్టినీలతో కలిసి రేవంత్‌రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి విద్యార్థినీలకు పండ్లు, బిస్కట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జానిగ జగన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కర్రొల్ల సురేందర్, మున్సిపల్ గౌరవాధ్యక్షులు చిలకమర్రి నర్సింహ్మా, మాజీ వార్డు సభ్యులు కమ్మరి జనార్దన్ చారి, తుప్పర రమేష్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మె సత్తయ్య, నవీన్ చారి, హస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వన భోజనం...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 08): మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిల్ అంతర్గతంగా ఉన్న అల్కాపూర్ మహాత్మగాంధీ పార్కు వద్ద స్థానిక మహిళలందరు సామూహికంగా ఏర్పాటు చేసిన కార్తీక మాస వనబోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లలితా సహస్రనామం, సౌందర్యలహరి, లింగాష్టకం, శివానందలహరి మొదలగు ఆద్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ పద్మ, బొలిషెట్టి సుగుణలు మాట్లాడుతూ మున్ముందు కూడా ఈ విధంగానే కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను అయోమయాలకు గురి చేయడమే కుల గణన సర్వే...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 08): ప్రజలను అయోమయాలకు గురి చేయడమే కుల గణన సర్వే అని ది సిటిజన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కుల గణన సర్వేకు వ్యతిరేకం కాదని దళిత గిరిజన వెనుక బడిన తరగతులకు లబ్ది పోందే విధంగా ఉంటే బాగుంటుందని అన్నారు. కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారెంటీల ఉసెత్తకుండా ఈ సర్వే మాత్రం భారత దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని పార్లమెంట్ నాయకులు రాహుల్ గాంధీ చె ప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇట్టి సర్వేలో విస్తృతమైన ప్రశ్నావలితో తెలంగాణ పౌరుల గోప్యతా హక్కును ప్రభావితం చేస్తూ ఇప్పటివరకు బయట పెట్టనటువంటి విషయాలైన అడుగుతున్నారంటే దిని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. ఇట్టి సర్వే జనాభ లెక్కల పరిగణన చట్టం కిందకు రాదని దరిమిలా చట్టం మరియు జరిమానాలు ఇట్టి సర్వేకు వ ర్తించవని అన్నారు.

# బుగ్గజాతరకు ఏర్పాట్లు చేయాలి

★ ఎంపీడీవో బాల శంకర్ ★ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 08) : బుగ్గజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో బాల శంకర్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 15న ప్రారంభం అయ్యే బుగ్గ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చూడాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, స్నానాల కోసం షవర్ల ఏర్పాటు, జాతరకు వెళ్లె రహదారికి ఇరువైపుల ఉన్న చెట్టు కొమ్మలను తొలగించుట, వాహనాలా పార్కింగ్, జాతరకు వెళ్లుటకు సూచిక బోర్డులు ఏర్పాటు, జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతర జరిగే 15 రోజుల పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. జాతరలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు లోటు లేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జాతర జరిగినన్ని రోజులు జాతరలో మద్యం అమ్మకాలు, బెల్టు షాపులు నిర్వహించకుండా చూడాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున షీ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. జాతరకు వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్రహీంపట్నం నుండి ఆరుట్ల బుగ్గజాతర వరకు ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్‌టీసీ అధికారులకు సూచించారు. బుగ్గ జాతరను విజయవంతం చేసేందకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో 14వ తేది నాటికి ఏర్పాట్లన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీవో ఉమారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ రవి నాయక్



మహేశ్వరం మేజర్ న్యూస్ (నవంబర్ 8): తుక్కుగూడ మున్సిపల్ 10వ వార్డులో శుక్రవారం ప్రైమరీ స్కూల్ దగ్గర 17 లక్షల రూపాయలతో సిసి రోడ్ ను ప్రారంభించిన కౌన్సిలర్ రవి నాయక్ ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో వాటర్ పైప్ లైన్ డ్రైనేజ్ లైన్ సిసి రోడ్లు వీధిలైట్లు ఏ సమస్య ఉన్న అన్ని సమస్యలని పరిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని ఇక ముందు కూడా తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి సాయంతో నా వంతు నేను ప్రజల తరపున కొట్లాడి ఏ పనైనా తేవడానికి ముందుంటానని అభిప్రాయపడ్డారు.నాకు పదవి ఉన్నా లేకున్నా ఈ ప్రాంతానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని అందుకే నా ఐదేళ్ల పదవి కాలంలో ఈ ప్రాంతానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో పనిచేశాను అని కౌన్సిలర్ రవి నాయక్ తెలియజేశారు.

# చేవెళ్లలో రాజేందర్‌రెడ్డి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8) :దివంగతనేత పట్నం రాజేందర్‌రెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ప్రభుత్వ చీప్‌విఫ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్‌పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజేందర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రాజేందర్‌రెడ్డి జ్ఞాపకార్ధంగా ప్రజలకు పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ప్రభాకర్, నాయకులు మాణిక్యరెడ్డి, మాధవరెడ్డి, రఘువీర్‌రెడ్డి, శంకర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్దం చేయండి

గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08) : విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుండే పోటీ పరీక్షలకు సిద్దం చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజి కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా కళాశాలలో విద్యార్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. గత సంవత్సరం విద్యార్థులు సాదించిన మెరిట్ గురించి కళాశాల ప్రిన్సిపల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులలతో కలిసి బోజనం చేసిన ఆయన బోజన ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ఆవరనలో విద్యార్థులతో కలిసి మొక్కలు ఆయన నాటారు. ఈ సంవర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

# గ్రామ కంఠం భూమి పేదలకు చెందే వరకు పోరాడుతాం : బాచుపల్లి గ్రామ ప్రజలు



కందకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 08): మండలంలోని బాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 6-15 ఎకరాల గ్రామ కంఠం భూమి పేదప్రజలకు చెందేవరకు పోరాడుతామని గ్రామ ప్రజలు వెల్లడించారు. గ్రామ ప్రజలు కొంతం యుగేంధర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కందుకూరు శ్రీనివాస్, చెవులపల్లి కృష్ణ, దువ్వాసి నర్సింహ, ఎగిరిశెట్టి రాజు, గ్రామస్తులు కలిసి రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి సూచన మేరకు అడ్వకేట్ బొక్క ఓం రెడ్డి హైకోర్టులో 48/2024లో పిల్ దాఖలు చేయగా అట్టి విషయంపై అడిషనల్ అడ్వకేట్ జనరల్ రెండు నెలల వ్యవధిలో కౌంటర్ దాఖలు చేయవల్సిందిగా ఆదేశించడం జరిగిందని తెలిపారు. గత 17 సంవత్సరాలనుడి అంబేద్కర్ సంఘం సభ్యులము విశ్రాంతి లేకుండా పోరాటం చేస్తున్నామని తెలిపారు.శుక్రవారం అడ్వకేట్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మద్దెల శ్రీశైలం, ధన్వంతరి, కత్తుల వెంకటేష్, విజయ్ కుమార్, రాఘవేందర్, కృష్ణ, రాజశేఖర్, యాదయయ, శ్రీశైలం, రమేష్ గౌడ్, యాదయ్య, లక్ష్మీయ్య, రాములు రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 08):ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మామిడిపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్ ఆదిలా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ బిల్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడానికి కారణాలు ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని అన్నారు

# ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల కోసం ఆన్‌లైన్ నమోదుపై అవగాహన

**● జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ● 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ విద్యార్థుల కోసం కొత్త విధానాల అవగాహన**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 08):కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను సరళీకృతం చేయడం జరుగుతుందని, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోజు మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఈ అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కాలేజీల ప్రిన్సిపల్స్‌కు ఆన్‌లైన్ నమోదు విధానం పై సిజిజి ప్రతినిధి వినయ్ కృష్ణ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మార్గదర్శకాలను వివరించారు. ఈ స్కీమ్‌లో కేంద్రం 60% మరియు రాష్ట్రం 40% భారం తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

విద్యార్థులకు సహకరించేలా కాలేజీలకు సూచనలు

:వినోద్ కుమార్ మాట్లాడుతూ, డిగ్రీ, ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ ఎస్సీ విద్యార్థులకు ఫీజు బకాయిల కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది కలిగించవద్దని, స్కాలర్‌షిప్‌లు ఆలస్యంగా జమ కావచ్చు కాబట్టి విద్యార్థుల రిప్లేస్‌మెంట్ విషయంలో సమస్యలు రాకుండా చూడాలని సూచించారు.

**నోడల్ ఆఫీసర్ల భాధ్యతలు మరియు ఇంజినీరింగ్ కాలేజీలకు సూచనలు:**

ప్రతి కాలేజీలో ఆన్‌లైన్ ప్రక్రియ పర్యవేక్షణ కోసం నోడల్ ఆఫీసర్లను నియమించాలని, విద్యార్థుల వివరాలను కచ్చితంగా మరియు పొరపాట్లు లేకుండా నమోదు చేయడం నోడల్ ఆఫీసర్ల ముఖ్య బాధ్యతగా పేర్కొన్నారు. ఇంజి నీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు సూచిస్తూ, ఆధార్ నంబర్లను బ్యాంక్ లేదా పోస్టల్ అకౌంట్లతో సీడింగ్ చేయించి, ఆన్‌లైన్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని, అవసరమైతే నోడల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.



# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కొడంగల్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 8): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కొడంగల్‌లో ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు కేసీఆర్ కుటుంబ పాలనలో దగా పడిన తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేపట్టి, పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, శాంతప్ప, మాజీ సర్పంచ్‌లు శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, జీ.రాము, సయ్యద్ హమీద్, సంజీవ్, దస్తప్ప, కృష్ణంరాజు, సాయి, అశ్వాఖ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ సమస్యను గుర్తించిన డాక్టర్ టీ.ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): ఓ పాపకు కడుపులో నొప్పి రావడంతో వైద్యులకు చూపించగా సాధారణంగా వచ్చే కడుపు నొప్పులు అని చెప్పి మందులు ఇచ్చారు. 10 రోజులైనా తగ్గకపోవడంతో హైదరాబాదులో డాక్టర్లకు చూయించగా స్కానింగ్లో నార్మల్గానే ఉంది అయినా నొప్పి తగ్గకపోవడంతో వైద్యుల సూచనల మేరకు కిడ్నీ కేయూబి అబ్డోమింగ్, సిటీ స్కాన్ అబ్డమింగ్, ఎమ్మారై స్కాన్ కూడా తీయడం జరిగింది అయినా ఎలాంటి ప్రాబ్లం కనబడలేదు ఓ చిన్న ఇన్ఫెక్షన్ మాత్రమే చూపిస్తుంది దానికి ఇంత నొప్పి ఉండదని డాక్టర్లు చెబుతున్నారు చివరికి వారికి తెలిసిన డాక్టర్ ఝాన్సీ రాణి గైనకాలజిస్ట్, సూయించగా ఇది చిన్న పిల్లల విషయం అనుభవజ్ఞులైన చిన్నపిల్లల డాక్టర్ కు చూపించండి అని తెలిపారు వెంటనే హైదరాబాదులో తెలిసిన డాక్టర్లు సంప్రదించాలనుకున్నారు చివరకు మన వికారాబాద్ ప్రాంతానికి చెందిన టీ ఆనంద్ చిన్నపిల్లల డాక్టర్ గుర్తుకొచ్చి మరుసటి రోజు ఉదయం ఆయనకు చూపించారు వెంటనే కిడ్నీ కే యూ బి అబ్డమింగ్ స్కానింగ్ రాశారు నార్మల్ వచ్చింది తర్వాత ఎమ్మారై స్కానింగ్ రాశారు సాయంత్రం వరకు నార్మల్ రిపోర్ట్ వచ్చింది రాత్రి 7:30 కు సుదీర్ఘంగా ఆలోచన చేసి ఒక బ్లడ్ టెస్ట్ రాశారు రాత్రి ఎనిమిదిన్నరకు గంటలకు రిపోర్టు వచ్చింది అందులో అసలు సమస్య గుర్తించాడు వెంటనే ఆపరేషన్ చేసే డాక్టర్ సలహా కోసం పంపించారు ఆ డాక్టర్ కూడా ఇంజక్షన్లు ఇస్తే సరిపోతుంది అని చెప్పారు వెంటనే ఇంజక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు నెల రోజుల తర్వాత సమస్య గుర్తించి వైద్యం అందిస్తున్న డాక్టర్ టి ఆనంద్..

# శుభ కార్యాల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు



గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతిరెడ్డి, నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 8): కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలో జరిగిన పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. బొంరాస్‌పేట్‌లో మాజీ సర్పంచ్ కోవూరి జయమ్మ, సంతోష్, వీరేశంల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అదే విధంగా కొడంగల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో జరిగిన బురాన్‌పూర్ గ్రామానికి చెందిన గడిసింగపూర్ భీమయ్య కూతురు వివాహాది కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, నాయకులు నర్సిములునాయుడు, మల్లికార్జున్, దేశ్యానాయక్, భీమ్‌రెడ్డి, భీమ్‌రావు, రాంచంద్రయ్య, ప్రవీణ్, ఎల్లప్ప, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై...

## అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచనలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్, 08):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను జాగ్రత్తగా నిర్వహించి, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా సూచించారు. శుక్రవారం రోజున నిజాంపేట, దుండిగల్ మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలిస్తూ, సర్వే సమయంలో కుటుంబ యజమానులు తమ ఆధార్, ఓటర్ మరియు అవసరమైన కార్డులను చూపేలా సత్వరమే సూచనలు చేయాలని ఆమె తెలియజేశారు.

**గ్రూప్ -3 పరీక్షల స్ట్రాంగ్ రూం తనిఖీలు :**


సర్వే పర్యవేక్షణ అనంతరం,జిల్లాలోని దూలపల్లి మరియు బాచుపల్లిలలో గ్రూప్ -3 పరీక్షలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను అదనపు కలెక్టరు రాధిక గుప్తా పంశీలించారు.





సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, గ్రూప్ -3 పరీక్షల స్ట్రాంగ్ రూం తనిఖీలు

# పలు వివాహాలకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): దోమ మండల పరిదిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన మొగులయ్య గౌడ్ కూతురి వివాహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరు అయ్యి నూతన వదు వరులను ఆశీర్వదించారు. ఈ మాజీ జడ్పీటీసీ,కొప్పుల నాగిరెడ్డి, దోమ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, బి ఆర్ ఎస్ యువజన నాయకులు మాచెందర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 8):

ప్రజాస్వామ్యంలో వజ్రయుధమైన ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకోని వారి కోసం శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానిన నిర్వహించ నున్నట్లు తెలిపారు. మండలంలోని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోల దగ్గర 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, సిబ్బంది గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ కెమికల్

**- కల్తీ కల్లు తయారికి వాడే కెమికల్‌ను పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు**



పట్టుబడ్డ నిందితులు



క్లోరల్ హైడ్రెడ్ కిమికల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 08)ః జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు కొండంగల్ పోలీస్ అధికారులు కొడంగల్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తున్నా సమయంలో ఒక స్విఫ్ట్ కార్ అపకుండా వెళ్ళిపోతుండగా పోలీస్ అధికారులు ఆ వాహనాన్ని అపి ఆ వాహన డ్రైవర్‌ను విచారించిగా అట్టి డ్రైవర్ పేరు అంబరపేట శ్రీకాంత్ గౌడ్, తండ్రి శ్రీనివాస్ గౌడ్, బషీరాబాద్ గ్రామం మరియు మండలం వికారాబాద్ జిల్లా అని తెలిపారు. వాహనంలో తనిఖీలు చేయగా అందులో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ 10 కేజీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని విచారించగ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో కల్తీ కల్లు తయారుచేసి విక్రాయించడం జరుగుతుంది. ఇట్టి కెమికల్ ను తను కర్ణాటక రాష్ట్రం చించోలి కి చెందిన మేఘనాథ్ గౌడ్, బషీరాబాద్ మండలం వాస్తవ్యుడు అయిన నగేష్ గౌడ్ దగ్గర కొనడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. మేఘనాథ్ గౌడ్ ను అదుపులోకి తీసుకోని విచారించగా అతను చితపూర్‌కు చెందిన ఉష్ణయ్య గౌడ్ దగ్గర ఇట్టి కిమికల్ ను కొనడం జరుగుతుంది అని తెలిపినాడు. మేఘనాథ్ గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు, ఉష్ణయ్య గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తం ఇట్టి కేసులో సుమారు 60,000 రూపాయల విలువగల 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకు న్నారు. ఈ కేసులోని నిందితులపైన కొడంగల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ చేశారు. ఇట్టి క్లోరల్ హైడ్రేట్ కిమికల్ కలిపి తయారు చేసిన కల్లును సేవిం చడం వలన సేవించిన వ్యక్తులకు మ త్తు కల్గించడమే కాకుండా, మెదడు, ఇతర శరీర బాగాల మీద ప్రభావం చూపి అనారోగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇట్టి కల్తీ కల్లును ఒక సారి సేవించిన వారికీ ఇది ఒక డ్రగ్ లాగ అలవాటుపడి దానికే బానిస అయి పోతారు. దయచేసి ప్రజలు ఇట్టి కల్తీ కల్లు పైన అవగాహనా ఏర్పాటు చేయనుకోని ఎవరుకూడ కల్తీ కల్లును చెవించవద్దు అని ఎక్కడైనా కల్తీ కల్లుకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది. జిల్లాలో ఎవరైనా ఇట్టి కెమికల్‌ను ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేసిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మత్తు పదార్థాల వ్యాపారాలు, కల్తీ వ్యాపారాలు, అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి

**సి.ఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు**


ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి


రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 08): తెలంగాణలో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని టిపిసిసి సభ్యులు సూధిని రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసి రాష్ట్రంలో మరో దఫా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వారు పేర్కొన్నారు. సి.ఎం రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సూధిని రాంరెడ్డి,కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, లక్ష్మయ్య, రామకృష్ణ,, జాహంగిర్ బాబా, పోతుగంటి అశోక్, యాదయ్య, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, బిక్షపతి, లక్ష్మణ్‌నాయక్, మాలె మల్లేష్, బుచ్చయ్య, శ్రీరాములు, వెంకటయ్య, అజ్గర్ అలీ, శంకర్, మల్లయ్య, మంకీ శ్రీను, కృష్ణ, లకృతి నాయక్, జవహర్ లాల్, మోత్యా నాయక్, శేఖర్, క్యామ రాజేష్, స్టాలిన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు భాను కిరణ్, బోస్ రవి, విజయ్, రాజేందర్ గౌడ్, మహేష్, రమేష్, రాజు, ఇమ్రాన్ బాబా, రామకృష్ణ, మల్లేష్, హరి, రేణు, బాలకృష్ణ, శివ, చెన్నయ్య, రమణ, శ్రీకాంత్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే సమర్థంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



హాజీపల్లి గ్రామంలో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 08):
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు, సిబ్బంది ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా సమాచార సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజీపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను స్థానిక అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో పాల్గొన్న అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. గ్రామానికి చెందిన మాజీ ప్రతినిధులను సర్వే నిర్వహణ తీరు ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు పోకుండా తమ సమాచారాన్ని నిర్భయంగా తమ ఇంటికి వచ్చిన అధికారుల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వేలో పొందుపర్చిన ప్రశ్నావళికి సంబంధించి స్థానిక నాయకులకు, ప్రజలకు వివరించారు. సర్వే నిర్వాహకులు ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే ప్రొఫార్మాలో పొందుపర్చాలన్నారు. సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం ఆయా ఇళ్లకు సర్వే పూర్తిచేసినట్లు స్టిక్కర్‌ను అతికించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రత్యేకాధికారి రామారావు, తహసీల్దార్ పార్థసారధి, ఎంపీడీవో బన్సీలాల్, ఎంఈవో మనోహర్, ఎంపీవో జయంత్ రెడ్డి, ఏపీఎం నగేష్, పంచాయతీ కార్యదర్శి, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**● ఆరబెట్టిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులకు సూచన**



యాలాలమేజర్ న్యూస్ (నవంబర్ 08)ః మండలం పరిధిలోని అగ్గనూర్ సమీపంలోని మారుతి ఇండస్ట్రీస్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. తేమ శాతం తక్కువగా ఉన్నట్లయితే మద్దతు ధరను చెల్లించడం జరుగుతుంది ఆయన రైతులకు తెలిపారు. రైతులకు టోకెన్లు ఇచ్చి వాటికి అనుగుణంగా పత్తి కొనుగోలు చేయాలని చెప్పారు. పత్తిలో 8 శాతం తేమ ఉన్నట్లయితే 7521 రూపాయల మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, 9 శాతం తేమ ఉంటే 7445 రూపాయలను చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపాణి, ఎంపీడీఓ, ఎం ఎంపీవో యాదయ్య, పుష్పలీల,అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మధుమేహ వ్యాధి అవగాన శిభిరం



మధుమేహంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): మండలంలోని నేదునూరులో ప్రపంచ మధుమేహ వ్యాధి వారోత్సవ అవగాహన శిభిరం నిర్వహించారు. ముచ్చింతల్ జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్స్ బృందం ప్రీ-డయాబెటిక్ వ్యక్తులకు ఉచితంగా టెస్టులు నిర్వహించి మందులు అందజేశారు. స్టాండర్డ్ స్కోర్లు, గ్లూకోజ్ పరీక్షలు పరీక్షలు ప్రమాదం ఉన్నవారికి గుర్తించడానికి ఉపయోగ పడుతాయని అన్నారు. ఈసందర్భంగా జిమ్స్ వైద్యుల బృందం ర్యాలీ నిర్వహించి ముధుమేహం పట్ల అవగాహన కల్పించా రు. కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, వైద్యులు చంద్రజ,విరాజిత, వైద్యబృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 5 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్...

**● రూ.9890 నగదు.. 5 మొబైల్స్.. 2 ద్విచక్ర వాహనాలు.. స్వాధీనం ● వెల్లడించిన ఎస్ఐ కె.అరుణ్ కుమార్**



నవాబుపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 08)ః గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్టు చేసిన సంఘటన నవాబ్ పేట్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. నవాబ్ పేట్ ఎస్ఐ కె. అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసినీయ సమాచారం మేరకు లింగంపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడులు చేసి పేకాట ఆడుతున్న 5 మంది అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి రూ.9890 నగదు,5 సెల్ ఫొన్స్,2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గోవిందా రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఈటల

● శుద్ధ శాకాహారానికి ప్రాధాన్యత





కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 08):మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా శుక్రవారం రోజున నాగారంలో గోవిందా రెస్టారెంట్ ప్రారంభం అయ్యింది. ఇస్కాన్ భక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ రెస్టారెంట్ పూర్తిగా శాకాహార వంటకాలతో విశిష్టమైన భోజన సేవలను అందిస్తోంది.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, శాకాహార ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రసాయనాలు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండి శాకాహారాన్ని ఎక్కువగా వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రజలకు సూచించారు. రెస్టారెంట్ నిర్వాహకులు పరిశుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కస్టమర్లకు విశ్వాసాన్ని కలిగిస్తూ వారి వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నం రాజు సురేష్, సత్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన

● అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు

ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య సూచన

కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 08):కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య మీడియా ద్వారా ప్రజలకు నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తూ, అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టాలు ప్రతి వ్యక్తికి రక్షణ కల్పించడానికి ఉన్నాయని, వాటిని అర్థం చేసుకుని సమాజంలో నైతికతను పాటించడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

**ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య సూచించిన ముఖ్యాంశాలు:**

**మహిళా భద్రత:** మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు రక్షణ చర్యలు మరింత బలోపేతం చేయబడిన నేపథ్యంలో, ఎలాంటి వేధింపులు ఎదురైనా నేరుగా పోలీసుల సహాయం కోరాలని సూచించారు. ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ 181, షీ టీమ్ కోసం 1091 (మహిళా సురక్ష కోసం) ద్వారా సహాయం పొందవచ్చు.

**సైబర్ నేరాలు:** సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యక్తిగత సమాచారాన్ని



రక్షించుకోవడం చాలా అవసరమని అన్నారు. సైబర్ మోసగాళ్లు కుటుంబ సర్వే లేదా ఇతర పేర్లతో లింక్స్ పంపించి క్లిక్ చేయమని చెబుతారు. అదేవిధంగా, ఓటీపీ అడిగి మోసం చేయవచ్చు. కనుక, ఎటువంటి ఓటీపీని ఎవరికీ పంచకూడదని హెచ్చరించారు. అనుమానాస్పద సైబర్ కార్యకలాపాలు ఎదురైనా రాచకొండ సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబర్ లు 155260, 1930 ల ద్వారా నేరుగా నివేదించవచ్చు.

**ట్రాఫిక్ మరియు ఇతర అత్యవసర సహాయం:**

ట్రాఫిక్ రూల్స్ పాటించడం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 నంబర్ ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చు. ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఈ సందేశాన్ని జారీ చేస్తూ, ప్రతి ఒక్కరూ నూతన చట్టాలపై అవగాహన పెంచుకుని భద్రతతో జీవించాలని పిలుపునిచ్చారు.

# కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

● చైర్మన్ నాగలింగం శర్మ



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,08):

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతినిత్యం ప్రదోషకాల సమయంలో దీపోత్సవం వైభవంగా నిర్వహించబడుతోంది. శుక్రవారం రోజు జరిగిన దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ తాటకం నాగలింగం శర్మ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి భక్తులకు విశేష అనుభవం కల్పించారు. చైర్మన్ నాగలింగం శర్మ మాట్లాడుతూ, కార్తీకమాసంలో దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా భక్తుల ఆధ్యాత్మికతను పెంపొందించడమే ధ్యేయమని, భక్తులు కుటుంబ సమేతంగా దీపోత్సవంలో పాల్గొని ఈ పవిత్ర సందర్భాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆరాధనను వ్యక్తపరిచారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున ఉచితంగా మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు, పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, మరియు ప్రసాదం అందజేశారు.ఆలయ ఈవో కట్టా సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు బలరాం శర్మ, ఉప ప్రధాన అర్చకులు రవి కుమార్ శర్మ, మరియు వేద పండితుల సమక్షంలో ఈ పూజాకార్యక్రమం కన్నులపండువగా కొనసాగింది.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

● మరమ్మతు పనుల కారణంగా అసౌకర్యం

నాగారం విద్యుత్ ఏఈ రాజేంద్రప్రసాద్

కీసర మేజర్ న్యూస్(నవంబర్,08): ఫీడర్ మరమ్మతు మరియు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనుల కారణంగా 33/11 కేవీ చక్రిపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ శిల్పా నగర్ ఫీడర్ పై 09.11.2024న ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నాగారంలో కొన్ని కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని నాగారం అసిస్టెంట్ ఇంజనీర్, రాజేంద్రప్రసాద్ టీజీఎస్పీడీసీఎల్, తెలిపారు.

**విద్యుత్ సరఫరా నిలిపివేతకు గురయ్యే ప్రాంతాలు:**

సత్యనారాయణ కాలనీ రోడ్ నం. 1 నుండి 12, శివ సాయి ఎన్‌క్లేవ్, లోటస్ కాలనీ, అన్నమయ్య కాలనీ, జేడీ ఎన్‌క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, శిల్పా నగర్, ఓల్డ్ మోడీ, మల్లికార్జున నగర్, వెంకట్ రెడ్డి కాలనీ, సాయి దుర్గా నగర్, భాగ్యనగర్ మరియు శ్రీనివాస నగర్.ఈ అసౌకర్యానికి సహకరించగలరని ఆయన నాగారం ఆయా కాలనీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ధారూర్‌లో సీఎం పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 08)॰ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి విద్యార్థులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు, మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, బాబా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔషపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 08):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆ గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గోరుకంటి కృష్ణఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చౌరస్తాలో జరిగిన ఈ వేడుకలకుముఖ్యఅతిథిగా కవాడి మాధవరెడ్డి హాజరై నాయకులు కందకట్ల సందీప్ రెడ్డి, డొంకెని శంకర్ గౌడ్ తో కలిసి కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో జగదీష్ గుప్త, నరేష్ గౌడ్, శ్యామ్ రావు, మల్లేష్ యాదవ్, సాయి చందు, బాలకృష్ణ యాదవ్, భాస్కర్ గౌడ్, ప్రభాకర్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 8): 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. ఓటర్ల నమోదుకు శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో ఎవరైనా చనిపోయిన వారి పేర్లు ఉంటే ఫారం-7 ద్వారా డెత్ సర్టిఫికేట్ జత చేసి తొలగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు బీఎల్‌వోలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఘనంగా దేశమోళ్ల ఆంజనేయులు జన్మదిన వేడుకలు

**–ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 8) ః తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ అధ్యక్షులు దేశమోళ్ల ఆంజనేయులు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా జరిపారు. జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం నిర్వహించిన జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర యునాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి హాజరై దేశమోళ్ల ఆంజనేయులుతో కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో దేశమోళ్ల ఆంజనేయులు నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించారని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఆంజనేయులు ఉన్నత పదవులు అధిరోహించాలని, పిలిస్తే పలికే నాయకునిగా పేరు తెచ్చుకున్న ఆయన ఆయురారోగ్యాలతో పది కాలల పాటు ఆనందంగా జీవించేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శాలువలు, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్లు బ్యాగరి నర్సింలు, నాయకులు చందు, భాస్కర్, రాంప్రసాద్, అబ్దుల్ గని, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు








ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 08): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ్లీ రాములు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో 100 మంది తమ రక్తాన్ని దానం చేశారు. అనంతరం డిజె సౌండ్స్ మధ్య బాణాసంచాలు కాలుస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సీఎం జన్మదినం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కేకును నాయకులు కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకొని స్వీట్లు పంచుకొని పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమాలలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలగమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, భిక్యా నాయక్, గుర్రం కేశవులు, మిట్టపల్లి అంజయ్య, గుజ్జల మహేష్ రాజశేఖర్ టోపి ఖాదర్ కాలే మల్లయ్య ప్రసాద్, మల్లేష్ నాయక్, అశోక్, అజీమ్, మహేష్, అంజద్, సురేష్ నాయక్, కృష్ణ నాయక్, ఖాదర్,వస్పుల శ్రీశైలం, అలీమ్, జలాలుద్దీన్, ఫరీద్, చేగూరి వెంకటేష్, భగవాన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రఘురాములు, ఆసిఫ్ అలీ, తాండ్ర సాయి రెడ్డి, రంగారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చౌహన్ హాస్పిటల్‌లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ప్రారంభం

★శుక్రవారం ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ కు ఫ్రీ... డాక్టర్లు ఉదయ్, వినయ్ ★ పేదలకు నాణ్యతమైన వైద్యం చౌహాన్ హాస్పిటల్ ఉంటుందని యజమాన్యం..



బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 08): నూతనంగా చౌహన్ హాస్పిటల్ లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను శుక్రవారం పలువురు నేతలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా శివాజీ చౌకు మెయిన్ రోడ్డు సమీపంలో సాయిరాం నగర్ కాలనీ డాక్టర్లు వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో చౌహన్ హాస్పిటల్ లోని ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌహన్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్లు మాట్లాడుతూ... మనదేశంలో మగవారి కంటే ఆడవారిలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఐ సి ఎం ఆర్ గైడెన్స్ ప్రకారం 28 మంది ఆడవాళ్ళలో ఒక్కరికి ఈ బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని అన్నారు. దాదాపు 40 సంవత్సరాలు దాటిన మహిళలకు మెమో గ్రామ్ టెస్టులు సంవత్సరానికి ఒక్క సరైన చేయించుకోవాలని అన్నారు. శరీరంలో ఉన్న సూక్ష్మ కణాన్ని కూడా వెలుపలకు తీస్తుందని అన్నారు. ఈ వ్యాధి తల్లి బిడ్డకు పాలు ఇవ్వకపోవడం, మద్యమం తాగడం, గుట్కాలు, సిగరెట్లు తాగటం లేట్ మ్యారేజ్ చేసుకోవడం వంశపార్యపరంగా వ్యాధులు వస్తాయని అన్నారు. మహిళలు 30 సంవత్సరాలు ఉన్నప్పుడు స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి మెమోగ్రామ్ అంటే ఎక్సరే ఆఫ్ బ్రెస్ట్ కొన్నిసార్లు చేతికి తగలరని కంతులు గుర్తించొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి ప్రభుత్వ భూములను కాపాడండి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సుమన్ గౌడ్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 08):మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని మామిడిపల్లి వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు గుర్జనీ సుమన్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం సుమన్ గౌడ్ కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 99/1లో కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఈ విషయంపై గతంలో కందుకూరు ఆర్డీవో, బాలాపూర్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షించి, అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి, కాలేజీలకు కేటాయించాలని కోరారు.స్పందించిన కలెక్టర్ విచారణ చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్, మల్లేష్, ధనరాజ్, సిద్దు పాల్గొన్నారు.

# సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

**★యాదవ సంఘం మండల అధ్యక్షులు పర్వతాలు యాదవ్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 08): సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ్ సంఘం మండల అధ్యక్షులు పస్పుల పర్వతాలు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...నేడు కందుకూరు మండల కేంద్రంలో సాయత్రం 6 గంటలకు సదర్ ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని యాదవ బంధువులు,మండల, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వి.యవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులు చిన్నప్పటి నుండి శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

**★ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 08):విద్యార్థులు చిన్నప్పటి నుండే శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలని ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం పులిమామిడి ఉన్నత పాఠశాలలో రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రసన్నదేవి,స్టాన్లీ, చెన్నయ్యలు చెకుముకి టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇటాంటి టెస్ట్‌లు ఎంతో దోహద పడుతాయన్నారు. మూడనమ్మకాలను నమ్మకుండా శాస్త్రీయంగా ఆలోచించాలని అన్నారు. పరీక్షలో 160 మంది విద్యార్థులు పాల్గొనగా మండల స్థాయిలో పరీక్షకు తెలుగు మీడియం నుండి టీ .చందన,కె.దీక్షిత,ఆర్.సంజనలు ఇంగ్లీష్ మీడియం నుండి కె.మేఘున, టీ,వినయ్, వి.రిషికేష్‌లు ఎంపికయ్యారు. నవంబర్ 21 న జరిగే మండల స్థాయి ప్రతిభా పరీక్షలో పాఠశాల తరపున పాల్గొంటారని, ఎంపికైనా విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఇంచార్జ్జి డా.జె.బుగ్గరాములు, ఉపాధ్యాయులు జయంతి, శ్రీవిద్య,శిరీష, స్వామి, వాణిశ్రీ, బుచ్చయ్య, సత్యనారాయణ,రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పారెడ్డిపల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్య, మాజీ గ్రామకోఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ గ్రామకమిటి సభ్యులు కాస సత్యనారాయణ, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటం వద్ద తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను తూచా తప్పక అమలు చేస్తూ తెలంగాణలో ప్రజారంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవు ఎన్నికల్లో కూడ మరో దఫా అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందునాయక్, నరేందర్, నర్సింహ్మా, మైబు, పల్లేటి రమేష్, మహేష్, అంజయ్య, పులికంటి నర్సింహ్మా, శివ, యాదయ్య, పల్లేటి నర్సింహ్మా, యాదయ్య, అంజయ్య, శెట్టిపల్లి జంగిలి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీరు పారుతుంది పట్టించుకోండి సార్ - సిపిఎం







యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 8): యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో బడి, గుడి అనే తేడా లేకుండా అన్ని వీధులు మురికి కాలువలతో నిండిపోతున్నాయని సిపిఎం నానక్ నగర్ గ్రామ శాఖ ఆరోపించింది. గ్రామంలో బస్టాండ్ మొదలుకొని, ప్రాథమిక పాఠశాల ముందు కూడా మురుగునీరు ప్రవహిస్తుందని, ఎన్నో వ్యాధులకు కారణమైన మురుగునీరు ప్రజలు నడిచే దారిలో పారుతుండడం గ్రామ ప్రజలను పరిపాలిస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ప్రాథమిక విద్యార్థులు సైతం మురుగునీరు దుర్గంధం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి చూడాలని, విద్యార్థులకు, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దయ్య, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి బర్ల మల్లేష్, విద్యార్థుల తల్లిదండ్రులు కందుకూరి యాదయ్య,నక్క శ్రీశైలం,దంతుక కృష్ణయ్య,మెరుగు జంగయ్య,జోగు సత్తయ్య, పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు.

## మాడ్గులలో రక్తదాన శిబిరం విజయవంతం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 08):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంలో అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సూధిని రాంరెడ్డిల నేతృత్వంలో రేవంత్ యువసేన నాయకులు, గ్రామీణ వైద్యులు అన్నెపాక విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36మంది నాయకులు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, శ్రవణ్‌రెడ్డి గ్రామీణ వైద్యులు, నాయకులు ఖరీం, బాలవర్ధన్, కుమార్, రాజవర్ధన్‌రెడ్డి, సుధాకర్, రవి తదితరులు హాజరయ్యారు. శిబిరంలో రక్తదానం చేసిన యువతకు పాండుగౌడ్, శరత్‌రెడ్డి, నాయకులు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ విశ్వాస్ వారిచే జారీచేయబడ్డ ధృవపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో విక్రయాలతోనే రైతులకు గిట్టుబాటు ధర



ఆమనగల్లు, మేజర్ న్యూస్(నవంబర్ 08): రైతులు తాము పండించిన పత్తి పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని మండల ప్రత్యేక అధికారి, ఆమనగల్లు ఏడిఏ ఆదిలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామంలోని కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోలు విధానం, నాణ్యత ప్రమాణాల గురించి సీసీఐ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు 8 నుండి 12 శాతం తేమ ఉన్న నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్‌గౌడ్, సిసిఐ కమర్షియల్ అధికారి లక్ష్మణరావు, రైతులు పాల్గొన్నారు.

## ఖోఖో క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని




కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 8): మండల పరిధిలోని లే మామిడి గ్రామానికి చెందిన బైండ్ల రమేష్, సంతోష దంపతుల కూతురు అక్షయ ఖోఖో క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. హైదరాబాద్ ఫలక్ నామ సోషల్ వేల్ఫర్ హాస్టల్లో 9వ తరగతి చదువుతున్నది. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో క్రీడలలో ప్రతిభ కనబరిచిన అక్షయ ఫలక్ నామ సోషల్ హెల్ఫర్ హాస్టల్ ప్రిన్సిపాల్ జయంతి, పి ఈ టి ఉపాధ్యాయురాలు మంజుల, తెలిపారు. విద్యార్థిని అక్షయ ఖోఖో క్రీడలలో రాష్ట్రస్థాయి కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు లేమామిడి గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. విద్యార్థి అక్షయ మరెన్నో ఉన్నతమైన విజయాలు సాధించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కాంగ్రేస్ పార్టీ నాయకులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు పిల్లర్ నెంబర్ 139 వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరు అయ్యారు ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు, రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## పిఆర్ఆర్ స్టేడియంలో కీర్తిశేషులు పట్నం రాజేందర్ రెడ్డి జయంతి



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 08 ) :షాబాద్ లోని పి ఆర్ ఆర్ స్టేడియంలో కీర్తిశేషులు పట్నం రాజేందర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పట్టోల్ల కార్తీక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పట్నం అవినాష్ రెడ్డి, మహేందర్ రెడ్డి,సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మన్మరి గ్రామ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు పుల్లన్న గారి శ్రీనివాస్ రెడ్డి,రాం రెడ్డి,విశ్వం, నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య,బోధంపహాడ్ ఎంపీటీసీ రాంచంద్రయ్య, ,సహకార సంగం చైర్మన్ శేఖర్ రెడ్డి,ఇమ్రాన్, ముక్రమ్ ఖాన్,కావలి యాదయ్య కావాలి మల్లేష్,జి రాములు వెంకటేష్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ ప్రవీన్ కుమార్



చౌదరిగూడెం, నవంబరు 08, (మేజర్ న్యూస్ ):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రతి కుటుంబంలో పూర్తి వివరాలను సేకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీన్ కుమార్ ఎన్యుమారేటర్లకు సూచించారు. శుక్రవారం నాడు మండలంలోని చెగిరెడ్డిఘనపూర్, వనంపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు అంటిస్తున్న స్టిక్కర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రవీన్ కుమార్ ఎన్యూమరేటర్లకు పలు సూచనలు, సందేహాలను నివృత్తి చేశారు. కుటుంబంలో ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అదే విధంగా మండల ప్రత్యేక అధికారి వెంకయ్య నాయక్ మండల పరిధిలోని వనం పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మండల పంచాయతీ అధికారి హనుమత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాములు, ఎన్యూమారేటర్ రాజు పాల్గొన్నారు.



## భారత మాజీ ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ జన్మదినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 08): భారత మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి లాల్ కృష్ణ అద్వానీ జన్మ దినోత్సవ పురస్కరించుకొని భారతీయ జనతా యువమోర్చ మీర్పేట్ మున్సిపల్ నాయకులు రఘు గౌడ్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో ప్రజలకు మిఠాయిలు తినిపించి జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... భారత రాజకీయ చిత్ర పటంలో ఒక చెరగని ముద్ర వేసుకున్న జాతీయ వాది ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన లాల్ కృష్ణ అద్వాని రామ జన్మభూమి యాత్ర తో మండేలా నిర్మాణానికి కీలకము అయ్యారని బిజెపికి ఒక దిక్సూచి అయ్యారని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మధు, బిజెపి శ్రేణులు నవాబు వేణు, సైదులు ,శ్యామ్, కృష్ణ, బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం : మూడేడ్ల వెంకట్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్( నవంబర్ 8 ): తెలంగాణ ప్రజల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామంగా పని చేస్తున్నారని, ఎన్నో ఒడిదు డుకులను ఎదుర్కొంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని ముందుకు నడి పిస్తున్నారని నంది వనపర్తికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆయనకు మేజర్ న్యూస్ ఆధ్వర్యంలో మూడేడ్ల వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్ రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... మండల స్థాయి పదవి నుంచి, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ప్రజా సేవే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎదిగారని, పేద ప్రజల సంక్షేమం ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత పాలన లో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సమర్థవంతమైన పాలన సాగిస్తున్న రాజకీయ చాణక్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు భరోసాగా ముఖ్యమంత్రి నిలుస్తారని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కి దేవుని ఆశీస్సులు, ఆయురారోగ్యాలు ఉండాలని కోరారు.

## సిద్ధాంతి కట్ట మైసమ్మ ఆలయం త్రిశూలం ధ్వంసం



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 08) : మొన్న శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీ నవగ్రహ విగ్రహాల ఘటన మరువక ముందే శంషాబాద్లో మరో ఆలయంపై దుండగులు దాడి. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో సిద్ధాంతి జాతీయ రహదారిపై వున్న కట్టమైసమ్మ లాయంలో అమ్మవారి విగ్రహాన్ని కాలుతో తన్నుకుంటు అమ్మవారి ముందు ప్రతిష్టించిన త్రిశూలాన్ని విరగగొట్టి చింద్రవంద్రం చేశారు. ఈ ఘటనను స్థానికులు గమనించి దుండగుని పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఎవరు చేయమన్నారని అడగ్గా అమ్మ చేయమని చెప్పిందని దుండగు సమాధానం చెప్పాడు. శంషాబాద్లో వారం రోజుల్లో రెండు ఘటనలు జరుగడంపై ప్రజలు హిందూ సంఘాలు పోలీసు వ్యవస్థ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దీని వెనుక ఉన్న జ్ఞాత శత్రువులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# హిందూ సంస్కృతి సంప్రదాయం... విలువలు... పై లార్డ్స్ విద్యార్థులు కొలాహలం

**★హిందూ సాంస్కృతిక సంబరాల్లో లార్డ్స్ విద్యార్థులు**

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 08): హిందూ సంస్కృతి సంప్రదాయం... విలువలు... పై జరిగిన కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాల విద్యార్థులు కోలాహలం చేశారు. కన్యావందనంలో లార్డ్స్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారనీ బిజెపి హోం శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు. నాంపల్లిలోని వనిత మహా విద్యాలయ ఆవరణలో జరిగిన హిందూ సంస్కృతి సంబరాల్లో లార్డ్స్ విద్యార్థులు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ సనాతన ధర్మాలను నేటి విద్యార్థులకు తెలియజేసి వారికి భారతీయ విలువలను నేర్పడం తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ విద్యా వాణి, ప్రిన్సిపల్ బీరధర కిషన్ రావు, పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

## సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాతా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 08): 21వ డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 21 డివిజన్ స్థానిక కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో సి సి రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ప్రారంభించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,నాయకులు గట్టు బాలకృష్ణ, స్వర్ణ గంటి విజయ్, సుభాన్ యాదవ్, బోల్లపల్లి కుమార్ చారీ నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


## ప్రజల కోసం బ్రతికే నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి

**★బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెలువడిన డైనమిక్ లీడర్ పుస్తకం ఆవిష్కరణ**



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 08):ప్రజల నుంచి పుట్టి ప్రజల కోసం బ్రతికే నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి అని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బడంగ్పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెలువడిన డైనమిక్ లీడర్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి, ఎనుముల జగదీశ్వర్ రెడ్డిలు, ఈ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు,ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, 5వ డివిజన్ అధ్యక్షులు వినోద్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్న్యూస్ (నవ ంబర్ 08) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేసేలా చొరవ చూపుతామని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి తెలిపారు. ఈ మేరకు అధికారులతో కలిసి ప్రజలకు అవగాహన క ల్పిస్తామని వివరించారు. శుక్రవారం వార్డు పరిధిలో సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులతో కలిసి కౌన్సిలర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు సర్వేపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చొరవ చూపుతామని వివరించారు. అందరూ ఈ సర్వేకు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మత్స్యకార్మికుడు మృతి



కందుకూరు, మేజర్న్యూస్ ( నవంబర్ 08): రోడ్డు ప్రమాదంలో మత్స్యకార్మికుడు మృతి చెందాడు. కందుకూరు గ్రామానికి చెందిన ఎడ్ల ఉమాకాంత్ ముదిరాజ్ (30)ఈ నెల 3 వ తేదిన చేపలు పట్టే వలలు తేవడానికి సికింద్రాబాద్ మార్కెట్ వెళ్ళి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైనా వైద్యం కోసం వెంటనే అంబులెన్స్లో ఓవైసీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 7 వ తేదిన మరణించాడు.కందుకూరు గ్రామ చేపల సొసైటికి చెందిన యువకుడు చేపలు అమ్ముతు జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మత్స్యకార్మికుడు మరణం కుటుంబంలో విషాధచాయలు అమలుకున్నాయి.

## మహేశ్వరంలో సిఎం పుట్టినరోజు వేడుకల్లో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గోల్లూరి



మహేశ్వరం మేజర్ న్యూస్, (నవంబరు 8): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్ర వారం మహేశ్వరం మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలియజేస్తూ రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా చేపట్టాలని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడంలో వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాజర్ ,అలె కుమార్ ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గోల్లూరి ,దశరథ్ ,సేవ్య రాజు నాయక్ ప్రశాంత్ రెడ్డి ,బాలరాజు , శ్రీశైలం, ప్రవీణ్ , నరసింహ, పాండు, ఆంధ్యా నాయక్ ,శివ శ్రీకాంత్ భరత్ నాయక్ , కాంగ్రెస్ కార్యకర్తలు యూవ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (నవంబరు 08): షాద్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన 16వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసినట్లు ఎం.ఎస్.నటరాజన్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన రాజీనామా ప్రతులను స్థానిక మున్సిపల్ కమిషనర్తో పాటు సీడీఎంఏ హైదరాబాద్, జిల్లా కలెక్టర్, లోకల్ బాడీస్ అడీషనల్ కలెక్టర్లకు పంపించినట్లు ఆయన తెలిపారు. తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు, బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు.

## సీఎం రేవంత్రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి

**– వృద్ధులకు అల్పాహార పంపిణీలో బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



గండిపేట్, మేజర్న్యూస్ (నవ ంబర్ 08) : సీఎం రేవంత్రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున అధికారం చేపట్టాక ప్రజా రంజక పాలనను అందిస్తున్నారని తెలం గాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ కస్తూర్బా ట్రస్ట్లో వృద్ధులకు డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి, టింకురెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై వృద్దులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాల ప్రజలకు సీఎం రేవంత్రెడ్డి పెద్దపీఠ వేస్తున్నారని వివరించారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాల్చారి, నర్సింగ్ రావు ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, రవికాంత్రెడ్డి, కుమార్, అమీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.